# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






### గోవిందరాజ స్వామి ఆలయంలో
## ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర



తిరుపతి రవాణ, జూలై 28ప్రభాతవార్త

తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ముగింపు సందర్భంగా ఘనంగా శాత్తుమొర జరిగింది. ఉదయం గోవిందరాజస్వామి వారు, ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి, ఆండాళ్అమ్మవారు అలిపిరి వరకు చేరుకుని ఆస్థానం నిర్వహించారు. అక్కడ నుండి వైఖానసాచార్యుల ఆలయం, ఆర్ఎస్‌మాఢీవీధి, చిన్నజీయర్‌మఠం మీదుగా ఆలయంలోనికి చేరుకుంది. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, అర్చకులు పాల్గొన్నారు.

### చెన్నై- బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్
## భూసేకరణ పనులు పూర్తి చేయాలి

తిరుపతి కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త :



బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు చెన్నై బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీతో పాటు తిరుపతి ఏపీఐఐసీజోనల్ మేనేజర్ విజయ్ భరత్‌రెడ్డి, నిక్ సిఈవో జి. నాగభూషణం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు

### - పక్కాగా ఫ్రైడే డ్రైడే నిర్వహణ - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



**సీజనల్ వ్యాధుల కట్టడిపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్.**

చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త:

జిల్లాలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాల వ్యాప్తిని కట్టడి చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు ఎక్కాగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కీటక జనీత వ్యాధుల నిర్మూలనపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం కలెక్టరేట్ నుండి జడ్పీ సిఇఓ, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఆరోగ్య, సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖలు, ఇతర సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ 2025లో ఇప్పటి వరకు అధికారికంగా కొన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం వుందని, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా పక్కాగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పక్కాగా అమలు చేయాలని, ఈ కార్యక్రమంలో భాగంగా మురికినీరు తొలగింపు, తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయడం, క్రిమిసంహారకమందులు పిచికారి చేయడంతో పాటు జనావాసాలు అధికంగా వున్న ప్రదేశాలు, వ్యాధులు ప్రబలే ప్రదేశాల్లో వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరే వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు రచేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎఎన్ఎంలు, ఆశాలు, ఎస్‌హెచ్‌జిలు, పంచాయతీ కార్యదర్శులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సంక్షేమశాఖల అధికారులను సమన్వయం చేసుకుని సంక్షేమ హాస్టళ్ళ వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధుల నిర్మూలనకు చేపట్టిన చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. మేజర్ పంచాయతీలు, కనెక్టింగ్ రోడ్ల వద్ద చెత్త నిల్వలను గుర్తించి ప్రజాప్రతినిధుల సహాయంతో చెత్తను తొలగించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. అలాగే మిచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుద్ధి చేయాలని, డ్రైనేజ్‌ల వద్ద పూడికలు తీయాలని, మురికినీటి నిల్వలను తొలగించాలని, బహిరంగ మలమూత విసర్జన జరుగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో గత రెండు నెలలుగా నమోదైన డెంగ్యూ కేసుల వివరాలపై నివవేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్, జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు, స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారి వెంకటేశ్వరీ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### యూరియా కావాలంటే
# అదనంగా ఇతర ఎరువులు కొనాల్సిందే !!

**వి.కోటలో ఇష్టారాజ్యంగా ఎరువుల దుకాణాల తీరు .. అవస్థలు పడుతున్న రైతులు - పట్టించుకోని అధికారులు**



వి.కోట, జూలై 28 ప్రభాతవార్త

రైతుల పంటల సాగుకు అవసరమైన యూరియా కోసం రైతులు వి.కోటలోని ఎరువుల దుకాణాలకు వెళ్లే నిర్వాహకులు ఇతర ఎరువులు కూడా కొనాల్సిందేనని చెబుతూ రైతులను దోచుకుంటున్నారు. ఎరువుల దుకాణాల యజమానాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మిన్నకుండిపోతున్నారు. రైతులు ప్రస్తుతం వరి, బీన్స్, చిక్కుడు, క్యాబేజ్, మిరప తదితర పంటలు సాగు చేస్తున్నారు. పంటలసాగుకు అవసరమైన యూరియా కోసం ఎరువుల దుకాణాలకు వెళ్తే దుకాణదారులు యూరియాతో పాటు అదనంగా డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు కొనాల్సిందేనని రైతులను బలవంతం చేస్తూ అవసరం ఉన్నా లేకున్నా రైతుల చేత వాటిని కొనుగోలు చేయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో రైతులు చేసేది లేక ప్యాకేజ్ ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూరియా బస్తా రూ.266.50లు ఉండగా దుకాణదారులు రూ.350లకు విక్రయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. వి.కోటలో ఎరువుల దుకాణదారులు సిండికేట్‌గా మారి రైతులను ఇబ్బందులు పెడుతున్నా వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలో దాదాపు 45 దాకా ఎరువుల దుకాణాలు ఉన్నాయి.

వారం క్రితం ఓ దుకాణంలో అధికారులు తనిఖీ చేసి వెళ్లినట్లు సమాచారం. కాగా ఎరువుల దుకాణాల్లో ఎరువుల స్టాకు వివరాలు, ధరల వివరాలు చాలావరకు లేవు. వీటిని అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వి.కోటలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రైతులకు అవసరమైన ఎరువులు పొందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అధిక ధరలను నియంత్రించాలని రైతులు

# నీరు చల్లి నగలు దోచి..

## వైద్యం పేరుతో మాయమాటలు బంగారు ఆపహరణ

తొట్టంబేడు, జూలై 28 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలలోని పాయ్య గ్రామంలో మాయమాటలు చెప్పి వైద్యం అందిస్తామని మహిళలను మోసం చేసిన సంఘటన వెలుగు చూసింది. సోమవారం గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పొయ్య దళిత కాలనీకి ఉదయం 8.30గంటల ప్రాంతంలో ఓ యువకుడు ముఖానికి మాస్కు ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చినట్లు చెప్పారు. అతను వాయువులకు, కీళ్ళ నొప్పులకు, బేదులకు గుళికలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పినట్లు చెబుతున్నారు. ఓ మహిళ వద్ద రెండున్నర గ్రాముల బంగారు నగను అలాగే చిన్న సింగమాల వద్ద మరో మహిళను ఇలాగే నమ్మించి 10గ్రాముల బంగారు నగలను తీసుకొని పలాయనం చిత్తగించినట్లు సమాచారం. మరో మహిళ ఇంటికి వెళ్ళి మీ ఇంటికి దుష్టశక్తి ఆవహించి ఉందని మీకు మంచి జరగాలంటే మంత్రం వేయాలని అంటూ నమ్మబలికి పసుపు కుంకుం, ఉప్పు మిరపకాయలు తీసుకురమ్మంటూ మీ ఇంటిలో ఎంత బంగారం ఉందంటూ దానిని ఇవ్వాలని అమ్మవారి మెడలో వేసి తిరిగి మీకు ఇస్తామంటూ ఆమె మెడలోని నగలను తీసుకొని ఆమె మోహం మీద నీళ్ళు చల్లి ఆమె చెవుల్లోని రెండున్నర గ్రాముల బంగారు కమ్మలను తీసుకెళ్ళినట్లు మహిళలు బోరున ఏడుస్తున్నారు. సింగమాలలో కూడా ఇలాగే చేసినట్లు బాధితులు వివరించారు.

# గ్రామాల్లో బడి, గుడి ఉండాలి

### -బడులు ఏర్పాటు ప్రభుత్వ కర్తవ్యం
### -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు





తిరుమల, జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:

హిందూ ధర్మాన్ని మరింతగా వ్యాప్తిచేయడానికి, సనాతన ధర్మంపై యువతలో అవగాహనకు ప్రతి ఊరిలో ఓ గుడి, బడి ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కోరారు. బడులను ఏర్పాటుచేయడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. టిటిడి అధికారులు సామాన్యభక్తులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు సహకరించాలని కోరారు. సోమవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓలోకనాథం, ఆలయ అర్చకులు స్వామివారి దర్శనం చేయించారు.

# రైతులే టిడిపికి వెన్నుముక

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



గూడూరు, జూలై 28, ప్రభాతవార్త

గూడూరు పట్టణంతో పాటు రూరల్ మండలంలో ఉన్న రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి వచ్చిన సబ్సిడి ఎరువులు విత్తనాలు, రుణాల విషయంలో సహాయ సహకారాలు అందించాల్సిన సొసైటీ చైర్మన్‌దే పూర్తి బాధ్యతని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం 24 సొసైటీ కార్యాలయ ఆవరణంలో నూతనంగా ఎంపికైన సొసైటీ చైర్మన్ అల్లూరు కరుణాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు దువ్వూరు రవీందర్ రెడ్డి బచ్చల రవీందర్ రెడ్డిలు బాధ్యతల ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గూడూరు, రూరల్ మండలంలో పెద్ద సొసైటీగా 24 సొసైటీకి చైర్మన్‌గా ఎన్నికోవడం సంతోషదాయకమన్నారు. నియోజకవర్గంలో పెద్ద సొసైటీ అని దేనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం సబ్సిడీ ద్వారా వచ్చే విత్తనాలు, ఎరువులు, రుణాలు పార్టీలకతీతంగా చైర్మన్, సభ్యులు అందించాలని ఎక్కడ కూడా పార్టీకి చెడ్డ పేరు తతీసుకురాకుండా ఎప్పుడు ఎక్కడ జరగని రీతిలో సొసైటీకి మంచి పేరు తతీసుకురావాలని దీనికి పూర్తి భాధ్యత చైర్మన్ కమిటీ సభ్యులదేనని వారు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే రాకతో చైర్మన్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ సభ్యులను రైతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిఈఓ యనమల రామయ్య, నెలబల్లి భాస్కర్ రెడ్డి, సేలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, మట్టం శ్రావణి రెడ్డి, అరికట్ల మస్తాన్ నాయుడు, పెట్టేటి చంద్ర నీల్ తాతపూడి ఇజ్రాయిల్, కుమార్, అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో ఉద్యోగుల ఘర్షణ

### ఆర్థిక లావాదేవీలతో ఒకరిపై ఒకరు దాడి - తీవ్ర గాయాలతో రుయాసుపత్రిలో చికిత్స



తిరుపతి విద్య జూలై 28 ప్రభాతవార్త

ఎస్వీయూలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు సోమవారం పరిపాలనా భవనం ఎదుట ముష్టి యుద్ధాన్ని తలపించేలా ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. తీవ్ర గాయాలపాలైన ఉద్యోగులు రక్త స్రావంతో రుయాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెళితే ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం, శ్రీనివాసరావుల మధ్య కొంతకాలంగా ఆర్థిక లావా దేవీల విషయంలో గొడవులు జరుగుతుండేవని తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఇందులో భాగంగా సుబ్రమణ్యం అనే ఉద్యోగికి తోటి ఉద్యోగి శ్రీనివాసరావు రూ.2 లక్షలు వరకు అప్పు ఉన్నాడని, గత రెండు ఏళ్లుగా చెల్లించకుండా దాటవేత దోరణి తో వ్యవహరిస్తున్నాడని తెలిసింది. దీంతో పలు మార్లు సదరు ఉద్యోగి పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆర్థిక లావా దేవీలతో పాటు ప్రమోషన్ విషయంలో తనకే రావాలి.. అడ్డు తగలవద్దు... అంటూ ఇద్దరి మధ్య తరచూ వాగ్వాదం నెలకొనేదని తెలిసింది. దీంతో సోమవారం వర్సిటీ ఆవరణలో తారస పడిన ఇద్దరు మాటా మాటా పెరిగి ఇరువురు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు.

**- తీవ్ర గాయాలతో రుయాలో చేరిక**

ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఉద్యోగులు తీవ్రగాయాలతో స్థానిక రుయాసుపత్రిలో చేరారు. శ్రీనివాసరావుకు తలపై గాయం కావడంతో వైద్యులు చికిత్స చేస్తున్నారు. అలాగే మరో ఉద్యోగి సుబ్రమణ్యంకు సైతం బలమైన గాయాలు తగలడంతో ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. దీంతో ఇరువురు ఎస్వీయూ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

### జాతీయ సదస్సుల ద్వారా
# విద్యార్థులకు నేరుగా శాస్త్రీయ విజ్ఞానం

**చిత్తూరు అపోలో యూనివర్సిటీలో కనెక్టోమిక్స్-2025 జాతీయ సదస్సు ప్రారంభం**




చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త:

జాతీయ సదస్సుల ద్వారా విద్యార్థులు, శాస్త్రవేత్తలకు నేరుగా శాస్త్రీయ విజ్ఞానం పొందడానికి వేదికలుగా నిలుస్తాయని అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పోతురాజు అన్నారు. అపోలో యూనివర్సిటీలోని ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ హబ్‌లో సోమవారం కనెక్టోమిక్స్-2025 జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన రిజిస్ట్రార్ డాక్టర్ పోతురాజు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్లు, అనుభవాల మార్పిడి ద్వారా విస్తృత విజ్ఞానం అందుతుందన్నారు. అపోలో యూనివర్సిటీకి ఈ జాతీయ సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తోందని, భవిష్యత్ పరిశోధనలకు ఇది పునాది వేయనున్నదని పేర్కొన్నారు. సదస్సు ప్రారంభోత్సవంలో అపోలో వైద్య విజ్ఞాన పరిశోధన సంస్థ(ఎఐఎంఎస్ఆర్) డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్తేన్, సిఇఓ నరేష్‌కుమార్‌రెడ్డి, అకడెమిక్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఉషా అడిగ, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచిదానంద అడిగా, ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ చక్రధర్‌రావు, డాక్టర్ జె.ముత్తుకుమరన్, డాక్టర్ వినోద్ స్కారియా, డాక్టర్ అంబిలి శివదాస్, డాక్టర్ బానీజాలీ తదితరఉలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సదస్సులో జీనోమిక్స్, ప్రోటోమిక్స్, సిస్టమ్స్ బయాలజీ, మైక్రోబయోమ్, మెటబోలోమిక్స్, ఫార్మకోజెనోమిక్స్ వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేక సదస్సులు జరుగనునున్నాయని ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచిదానంద అడిగా తెలిపారు. విద్యార్థులు, యువ పరిశోధకుల కోసం పోస్టర్ ప్రదర్శనలు, ఒరల్ సెషన్లు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

# స్కిట్ జెయన్‌టియులో విలీనం.. అడ్మిషన్లకు అనుమతి

### మూతపడ్డ కళాశాలకు ప్రాణ ప్రతిష్ఠ
### నాడు తండ్రి ప్రారంభించారు...
### నేడు తనయుడు జీవం పోసారు




శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధగా సుమారు 20 సంవత్సరాల పాటు నిర్వహించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల వైకాపా పాలనలో సరైన మార్గదర్శకాలు, పర్యవేక్షణ లేక మూత పడింది. నిరుపేదల విద్యార్థులకు అవకాశాల్లేని రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఎపేద పిల్లలకు ఇంజనీరింగ్ విద్యను అందించాలనే మహోన్నత ఆశయంతో నాడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసారు. ఈ కళాశాలను 'బొజ్జల మానస పుత్రికగా' తీర్చి దిద్దారు. కానీ మూత పడింది. అయితే ఈ కళాశాలను తన తండ్రి ఆశయ సాధనకు ఎలాగైనా మళ్ళీ పూర్వవైభవం తీసుకురావాలని భావించిన డైనమిక్ యువ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చెవిలో జోరిగల్లా మారారు. ఈ ఏడాది నుంచి పునఃప్రారంభించుటకు వత్తిడి తెచ్చారు. అయితే ఆచరణలో ఎన్నో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. అయినా ఫైళ్లు చేతబట్టుకొని అధికారుల చుట్టు ప్రదక్షిణలు చేసారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌పై వత్తిడి తెచ్చి సాధించారు. అయితే చివరిలో ఆర్థిక పరమైన అభ్యంతరాలు, లీజు ఒప్పందాలకు జెయన్‌టియు కొన్ని నిబంధనల పేచీ పెట్టినా వాటిని పరిష్కరించటంలో ఎంఎల్ఏ పట్టువదలని విక్రమార్కునిలా చక్కర్లు కొట్టారు సత్ఫలితాలు సాధించారు.

**మారిన కళాశాల కోడ్:**

1999 నుంచి 2021 వరకు స్కిట్‌గా కొనసాగిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించిన ఇంజనీరింగ్ కళాశాలను ఇక మీదట 'జేయన్‌టిఎస్‌కెఎస్‌ఎఫ్'గా కళాశాల కోడ్‌ను రూపొందించారు. కళాశాల పేరును కూడా జేయన్‌టియుఏ-శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెల్ఫ్ ఫైనాన్స్ కళాశాలగా పిలుస్తారు. అనంతపురం జేయన్‌టియుకు శ్రీకాళహస్తీశ్వరాలయం పరిధిలో ఉన్న కళాశాల స్థలం 50 ఎకరాలను అప్పగిస్తారు. వారి వారి సిబ్బందితో వారి నిబంధనల మేరకు నియామకాలు విధి విధానాలు రూపొందించుకొని అమలు చేస్తారు. ఇక్కడ గతంలో పని చేసే సిబ్బందిని తీసుకోరు. పరిపాలన అంతా జేయన్‌టియు పరిధిలో సాగుతుంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు బయట ప్రాంతాలకు వెళ్ళి చదువుకునే అవస్థ ఉండదు. ఒక మంచి నిర్వహణలో కళాశాల సాగుతుంది. సుమారు రూ.500కోట్ల విలువ గల్గిన ఆస్తులను జేయన్‌టియుకి అప్పగిస్తారు. వారి లీజు పద్ధతిలో అప్పగించుటకు ప్రణాళికలు రూపొందించారు.

**ఐదు కోర్సుల కు ప్రవేశాలు:**

శ్రీకాళహస్తిలో నూతనంగా ఏర్పడిన జెయన్‌టియు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు ంరెండవ కౌన్సిల్‌లో అనుమతించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. వెబ్ ఆప్షన్లలో ఇంజనీరింగ్ కళాశాల పేరును పొందుపరచారు. ఇక్కడి ఐదు కోర్సుల్లోనూ పీజు రూ.70వేలుగా ఖరారు చేసారు. ఇక్కడ మంజూరు చేసిన సీట్లలో ఒక్కొక్క కోర్సులో 66 మందిని అనుమతిస్తారు. మంజూరు చేసిన కోర్సులను పరిశీలిస్తే కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్‌సి) ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్(సిఎస్ఎం) ఎలక్ట్రికల్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఇసిఇ) త్రిబుల్‌ఇలకు అనుమతి లభించింది.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పక్కాగా పరిష్కరించాలని, ఈ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌లు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని, అధికారులు ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట



కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి పొందేలా సమస్యలను వేగంగా పరిష్కరించి నపుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పిజిఆర్ఎస్‌కు 289 సమస్యలు**

కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ వారం జిల్లా నలుమూలల ప్రజల నుండి సమస్యలపై 289 అర్జీలు అందాయి. ఈ అర్జీలను ప్రజల నుండి స్వీకరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి సమస్యను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 251 అర్జీలు కలెక్టర్‌కు అందగా డిఆర్‌డిఎకు సంబంధించి 31 సమస్యలు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ మోహన్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఉసురే సినిమా ట్రైలర్ వీక్షించిన ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, జూలై 28 ప్రభాతవార్త:



చిత్తూరుకు చెందిన నవీన్ డి గోపాల్, మౌళి రాధా కృష్ణ దర్శక నిర్మాతలుగా వ్యవహరిస్తూ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ఉసురే సినిమా ట్రైలర్, పాటను సోమవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వీక్షించారు. లక్ష్మీనగర్‌కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రముఖ నటి రాశి, గురజాల జగన్‌మోహన్, అసురన్ ఫేమ్ టిజి అరుణాచలం, బిగ్‌బాస్ ఫేమ్ జనని తదితరులు నటిస్తున్న ఉసురే ట్రైలర్ వీక్షిస్తూ ట్రైలర్, పాట చాలా బాగుందని, అలాగే ఆగస్టు 1వ తేదిన విడుదల కానున్న చిత్రం అఖండ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ దర్శకనిర్మాతలకు అభినందనలు తెలిపారు.

## ఆర్యవైశ్య భవనానికి భూమి పూజ

చిత్తూరురూరల్, జూలై 28 ప్రభాతవార్త:



చిత్తూరు పట్టణం, సంతపేట బజారువీధిలో ఆర్యవైశ్యభవనం నిర్మించే భవనానికి చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు సునీల్‌కుమార్ చౌదరి, స్థానిక నాయకులు, ఆర్య వైశ్యసంఘ నాయకులు, సంతపేట డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 48వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, హాజరు నమోదు పరిశీలించి సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే వార్డు పరిధిలో సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.

## గిరిజన సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యుల నియామకం పట్ల హర్షం

చిత్తూరురూరల్, జూలై 28 ప్రభాతవార్త:

రాష్ట్ర గిరిజన సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులుగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌లను ఎంపిక చేయడం పట్ల ఆల్ ఇండియా ఎస్సీఎస్టీ ఐక్యవేదిక ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగపల్లి మునస్వామి హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర షెడ్యూల్ తెగల అభివృద్ధికి, ఈ తెగల ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ, మా ఎస్సీ శాసనసభ సభ్యులు భవిష్యత్తుల్లో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో చిత్తూరు జిల్లా దళిత సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి గోవిందన్, ఆల్‌ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుమార్ తదితరులు వున్నారు.

## తవణంపల్లె డిప్యూటీ ఎంపీడీఓగా మురుగేశన్ బాధ్యతల స్వీకరణ

తవణంపల్లె, జూలై 28 ప్రభాతవార్త:



తవణంపల్లె మండల ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓగా కె.మురుగేశన్ నేడు బాధ్యతలు స్వీకరించారు. మండల డిప్యూటీ ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాఘవేంద్రరాజు వ్యక్తిగత కారణాలతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓగా అరగొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కె.మురుగేశన్‌ను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆయన నేడు ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## బిల్లేరు కూడలిలో తీరిన జనదాహార్తి

-ముందుకొచ్చిన దేశం నాయకులు

చౌడేపల్లి, జూలై 28 ప్రభాతవార్త



మంచిని తలపెట్టే వారు జనం మదిలో కలకాలం వుంటారు...యేళ్ళ తరబడి దాహార్తితో కొట్టుమిట్టాడే జనానికి జలాన్నందించిన తేదేపా నాయకులను స్థానికులు కొనియాడుతున్నారు... మండలం లోని బిల్లేరు కూడలిలో ప్రయాణీకులతో పాటు స్థానికులు అధిక సంఖ్యలో వున్నారు. అయితే దశాబ్దాల తరబడి కూడిలిలో మంచినీటి వసతి లేక తహతహలాడేవారు. ముఖ్యంగా ప్రయాణీకుల పరిస్థితి మదీదారుణంగా వుండేది. దీంతో స్పందించిన మండల దేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) బిల్లేరు కూడలిలో దాహార్తిని తీర్చే దిశగా చర్యలు చేపట్టారు. చింతమాకులపల్లి, కొండయ్యాగారిపల్లి పంచాయతీలకు చెందిన తేదేపా అధ్యక్షులు షావళీ, షాజహాన్‌భాషా, ఖాదర్‌భాషా, సింగిల్‌విండో సభ్యుడు సుబ్బరాజులు కలుగజేసుకొని బస్‌స్టాప్ వద్ద మంచినీటి వసతిని కల్పించారు. అదే విధంగా ప్రయాణీకుల సౌకర్యార్థం బస్‌షెల్టర్‌ను ఆధునీకరించారు. మాజీ సర్పంచు మనిరాజ, స్థానికులు పాల్గొన్నారు.

## హుండీ ద్వారా రూ. 77.83లక్షల ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), జూలై 28 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 77,83,633లు ఆదాయంగా సమకూరిందని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో 35రోజులకు గాను హుండీ లెక్కింపు నిర్వహించగా నగదుతోపాటు 21గ్రాముల బంగారం, 394గ్రాముల వెండిని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు. అదే విధంగా రణభేరీ గంగమ్మ హుండీ ద్వారా రూ. 57,057లు మరిన్ని విదేశీ కరెన్సీ ఆలయానికి ఆదాయంగా వచ్చిందన్నారు. చిత్తూరు ఎండోమెంట్ ఏసీ చిట్టెమ్మ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది, పరకామణీ సేవక్‌లు పాల్గొన్నారు.

## గోశాల సంరక్షణకు విరాళం

బోయకొండ(చౌడేపల్లి), జూలై 28 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయం పర్యవేక్షణలో వున్న గోశాల సంరక్షణా పథకానికి దాత రూ. 10,116లు విరాళంగా అందించారు. ఆలయం లో ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరంకు చౌడేపల్లి పిల్లారీ ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ నగదు అందించాడు. దాత అతని కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## బిటీ రోడ్ల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్

- వెంగళరావుకాలనీలో మేజర్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణంకు ఆమోదం

- మేయర్ అముద

చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో బిటీ రోడ్లు, మురికికాలువలు, నిర్దేశించిన ప్రదేశాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు మేయర్ అముద పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మేయర్ అముద అధ్యక్షతన సోమవారం మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిత్తూరు నగర పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. మేయర్ అముద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండా అంశాలతో పాటు టేబుల్ అజెండా అంశాలుగా వచ్చిన సమస్యలను సమావేశంలో సభ్యులు చర్చించారు. వెంగళరావుకాలనీలో నీటి ప్రవాహంకు అడ్డుకట్ట వేయడానికి శాశ్వత పరిష్కారంలో భాగంగా మేజర్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణంకు సమావేశం ఆమోదం తెలిపింది. అలాగే చిత్తూరు నగర పరిధిలో కుక్కలను కట్టడి చేయడానికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, ఏఆర్‌వి టీకాలు వేయడానికి అవసమైన యంత్ర సామాగ్రి, మందులు కొనుగోలుకు సమావేశం ఆమోదం తెలిపింది. అలాగే ఇటీవల మృతి చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు కె.నిర్మల, ఆర్.శశికుమార్, ఎస్.సుష్మా, కె.అశోక్ హాజరు కాగా ఈ సమావేశానికి అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పక్కాగా సమస్యలు పరిష్కారం

- మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఆదేశం

చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పక్కాగా పరిశీలించి సత్వరం సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కమీషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు నగర పరిధిలోని ప్రజలు వారి సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగంకు చెందిన 4 సమస్యలు, పెన్షన్లకు సంబంధించి 3, రెవెన్యూ విభాగంకు సంబంధించి ఒక సమస్య అధికారులకు అందాయి. సహాయ కమీషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఎసిపి నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మణీంద్రం ఎంపిటిసి సెగ్మెంట్ ఎన్నికకు నోటిఫికేషన్

కుప్పం, జూలై 28 ప్రభాతవార్త

రామకుప్పం మండలంలో ఖాళీగా ఉన్న మణీంద్ర ం ఎంపిటిసి సెగ్మెంట్ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు గాను సోమవారం ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేశారు.జూలై 30వతేది నుంచి ఆగస్టు1 వతేది వరకు ఎన్నికకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఆగస్టు 12న ఎన్నికలు, ఆగస్టు 14న ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా 2021లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో మణీంద్రం ఎంపిటిసి సెగ్మెంట్ నుంచి వైఎస్సార్సీ పార్టీ తరపున పోటీ చేసిన శాంతకుమారి విజయం సాధించారు. అనంతరం ఆమె రామకుప్పం ఎంపిపిగా బాధ్యతలు చేపట్టారు. కొంతకాలం అనంతరం ఆమె అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటినుంచి మణీంద్రం ఎంపిటిసి సెగ్మెంట్ ఖాళీగా ఉంది. కాగా శాంతకుమారి స్థానంలో వైకాపా ఎంపిటిసిగా ఉన్న సుబ్రమణ్యం ఎంపిపిగా కొంతకాలం పనిచేశారు. ఇటీవలే వైకాపాను వీడిన పలువురు ఎంపిటిసి సభ్యులు తెదేపాలో చేరడంతో రామకుప్పం ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. దీంతో ఎంపిపిగా తెదేపా తరపున సులోచన, వైస్ ఎంపిపిగా వెంకటరామేగౌడు ఎన్నికయ్యారు. దీంతో ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలను అధికార తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకుంది.

## సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం

తిరుపతి విద్య, జూలై 28 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం మొదలైంది.నాలుగు రోజుల పాటు విస్తృతంగా జరిగే ఈ కార్యక్రమం తొలిరోజు తిరుపతి నియోజవర్గం వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో తొలుత చెన్నారెడ్డి కాలనీ లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ సందర్శించి అక్కడి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేశాం అని, అనంతరం విద్యార్థులతో సమావేశమై అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు ముని, హేమంత్,మహేష్, కిషోర్,పవన్,బోస్ ప్రణదీప్,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుతో కుప్పంలో అభివృద్ధి పరుగులు

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

### - 3కోట్లతో బర్నింగ్ యూనిట్ స్మశాన వాటికకు భూమిపూజ !!

కుప్పం, జూలై 28 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని ప్రభుత్వ విప్, కడ పిఎసి చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం బైపాస్ రోడ్డులో ఉన్న స్మశాన వాటికలో 3కోట్ల వ్యయంతో బర్నింగ్ యూనిట్‌తో పాటు స్మశాన వాటిక (మోక్షస్థలం) ఆధునీకరణ పనులను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ డా॥ సుధీర్‌లతో కలసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ ఇటీవలై కుప్పంలో 22కోట్లతో తొలివిడత ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. త్వరలోనే కుప్పం సెంట్రల్ పార్క్‌ను 10 కోట్లతో ఆధునీకరించే పనులకు శ్రీకారం చుడతామన్నారు. కుప్పం మున్సిపాలిటీని సుందరీకరణ చేయడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైన్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ పనులు త్వరలో మొదలవుతాయన్నారు. కుప్పాన్ని ఓ మోడల్ మున్సిపాలిటీగా మలచేందుకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా కుప్పం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. కుప్పం అభివృద్ధికి సహకరిస్తున్న కడ పి.డి. వికాస్ మర్మత్, కుప్పం పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్న కమీషనర్ శ్రీనివాసరావులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ పిఎసి సభ్యులు రామచంద్ర, సుగుణమ్మ, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, నేతలు కన్నన్, సత్యేంద్రశేఖర్, ఆర్ముగం, అప్పు, మణి, వేణుగోపాల్,హర్ష ధర్మతేజ, ఆర్ఆర్ రవి, తిరుమగళ్, జయమ్మ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- తిరుపతి జేసీకి వినతిపత్రం అందజేసిన సీపీఎం

పుత్తూరు రూరల్, జూలై 28 ప్రభాతవార్త:

పుత్తూరులోని మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య లోపాన్ని అరికట్టాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన గ్రీవెన్స్‌డే సందర్భంగా తిరుపతి జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీలో వార్డుల్లో పారిశుధ్య లోపం ఉందని పుత్తూరు కమిషనర్‌కి విన్నవించినా పట్టించుకోలేదని అందుకు సోమవారం జేసీ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు.

## సమస్యల పరిష్కారంతో ప్రజల గుండెల్లో నిలచిపోతారు : గువ్వల

చౌడేపల్లి, జూలై 28 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారంతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోతారని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. మండల పరిపాలనా భవనంలో ఎంపిడిఓ, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పల్లె ప్రాంతాల నుంచి పుట్టెడు సమస్యలతో ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారుకు సూచించారు. ముఖ్యంగా రెవిన్యూ, ఎన్ఇజిఎస్, పక్కాగృహాలు వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం ఆయా శాఖల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. తహశీల్దార్ పార్వతి, ఎంపిడిఓ లీలామాధవి, తేదేపా నాయకులు పూల చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డి, బోయకొండ సుబ్బు, హమీద్‌ఖాన్, సుబ్రమణ్యంరెడ్డి, నాగరాజరెడ్డి, రమణ, చిన్నరెడ్డెప్ప, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డా॥ అంబేద్కర్ వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులు

కుప్పం, జూలై 28 ప్రభాతవార్త



కుప్పం పట్టణం కొత్తపేటలో మూడు రోజులుగా జరిగిన డా॥ అంబేద్కర్ ఎన్‌విఎల్ వాలీబాల్ టోర్నీ సోమవారం ముగిసింది. విజేతగా నిలిచిన బెంగళూరు జెఆర్‌సి జట్టుకు రూ 50001లను కొత్తపేట యువ నేత రాహుల్‌కుమార్ అందించారు. రెండో బహుమతిని చెన్నై గౌతమ్ జట్టుకు రూ 30వేలు కొత్తపేట టిడిపి ఇన్‌చార్జ్ అప్పు అందించారు. మూడో బహుమతి రూ 15వేలను బిరుదనపల్లి డేంజర్‌బాయ్స్ జట్టుకు యువనేత సంతోష్ అందజేశారు. నాలుగో బహుమతి రూ 10వేలను మెకానిక్ చంద్ర అందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు తెదేపా నేతలు ఎప్పుడూ ముందుకుంటారన్నారు. కుప్పంలో 22 కోట్లతో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంతో ఏమాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడుకు యువత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, నేతలు సత్యేంద్రశేఖర్, మంజునాథ్, ప్రతాప్, చెక్కునత్తం మణి, వేణుగోపాల్, ఆర్ఆర్ రవి, మునెప్ప, స్థానిక యువత పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పిఆర్ శ్యామన్న ఆదర్శప్రాయులు

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జూలై 28 ప్రభాతవార్త



కంగుంది మాజీ సర్పంచ్, ఎపిఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం త ండ్రి అయిన దివంగత పిఆర్ శ్యామన్న అందరికీ ఆదర్శప్రాయులని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కంగుంది గ్రామంలో పిఆర్ శ్యామన్న నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్యామన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కంగుంది ప్రాంత అభివృద్ధి ప్రదాతగా శ్యామన్న 35 ఏళ్లపాటు సర్పంచ్‌గా పనిచేయడం గొప్ప విషయమన్నారు. గ్రామ మార్గదర్శిగా ఆయన నిలిచారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అంతకుముందు గ్రామంలో భజన కార్యక్రమంతో పాటు పెద్ద ఎత్తున ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం అధ్వర్యంలో అన్నదానం జరిపారు. కార్యక్రమాల్లో రాష్ట్ర విద్య, మౌలిక వసతుల కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, టిడిపి శాంతిపురం అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, మాజీ ఎంపిపి డా॥వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్ జాకీర్, యువనేత హర్షధర్మతేజ, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్, తెలుగుమహిళ అధ్యక్షురాలు అనసూయ, జయమ్మ, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, సర్పంచ్ ధనశేఖర్, వైస్ సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బంగారుకుటుంబాల దత్తత కార్యక్రమం

కుప్పంరూరల్, జూలై 28 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం సచివాలయం 2లో పి4 బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా సోమవారం బంగారు కుటుంబాలకు అర్హులను గుర్తించి వారిని దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సోమశేఖర్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్యామసుందర్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్ఆర్ రవి, వేణు, మంజునాథ్, జాకీర్, మంజునాథ్, ముజీబ్, విష్ణు, గణేష్‌బాబు, నరసింహులు, మల్లప్పనాయుడు పాల్గొన్నారు.

## కాణిపాకం ఎస్ఐగా నరసింహులు బాధ్యతల స్వీకరణ

కాణిపాకం, జులై 28 ప్రభాతవార్త:



కాణిపాకం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరిచారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ధరణీధర గత నెల రోజుల క్రితం తిరుపతి ఎసిబికి బదిలీ అయ్యారు. దీంతో ఇప్పటి వరకు తవణంపల్లి ఎస్ఐ చిరంజీవి ఇన్‌ఛార్జీ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తు వచ్చారు. ఈ నేపథ్యంలో ఐరాల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నరసింహులును కాణిపాకం ఎస్ఐగా నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# తిరుపతి ఐఐటిలో కళాశాల జీవితం: విద్యాసౌకర్యాలు

శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడులో వెలసిన తిరుపతి ఐఐటిలో సోమవారం యువంతర బిటెక్ 2025 ఓరియంటేషన్ కార్యక్రమాలను డైరెక్టర్ డాక్టర్ ప్రొ.కె.యన్ సత్యనారాయణ పర్యవేక్షణలో ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జీవితం: విద్యాసౌకర్యాలు అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రవేశాల్లో బిటెక్ మొదటి సంవత్సరం 254 మంది విద్యార్థులు కొత్తగా క్యాంపస్‌లోకి వచ్చారని వివరించారు. కొత్తగా ఇక్కడ చేరిన విద్యార్థులను పరిచయం చేస్తూ కొత్త ప్రదేశంలో విద్యార్థులకు సంస్థ సంస్కృతి,విద్యాచట్రం, సౌకర్యాలకు సంబంధించి పరిచయం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా కె.యన్ సత్యనారాయణ మాట్లాడుతూ



సుమారు పదేళ్ళ క్రితం శ్రీకారం చుట్టిన తిరుపతి ఐఐటి దశల వారిగా సాధించిన విజయాలను వివరించారు. తిరుపతి ఐఐటి ప్రతి అడుగు ప్రగతి పథంలోనే నడుస్తూ పాలకును ఆకర్షించి నేడు జాతీయ స్థాయి గుర్తింపుకు అవకాశం లభించిందని తెలిపారు. ఇది ఒక్క ఉపాధ్యాయులు,డైరెక్టర్ కృషి కాదు. కేవలం విద్యార్థుల్లోని

## యువంతర ఓరియంటేషన్

ప్రతిభతో మాత్రమే సాధ్యమైందని యువతను ప్రోత్సహిస్తూ చేసిన ప్రసంగం విద్యార్థుల్లో జోష్ నింపింది. దాంతో ఇక్కడ కొత్త,కొత్త ఆవిష్కరణలకు అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా విద్యా వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రామకృష్ణ గోర్తి మాట్లాడుతూ మనిషికి విద్యార్థి దశ కీలకమైనదన్నారు.ఈ దశలో జీవితం కొత్త మలుపు తిరుగుతుందని వివరించారు. ఇక్కడే జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించుకొని ముందడుగు వేయాలన్నారు. నేడు తిరుపతి ఐఐటికి వచ్చిన విద్యార్థులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీరు తమతో కలసి నడవటానికి కొత్త ఆవిష్కరణలతో తమ జీవితాలకు కొత్త రూపం కల్పించుటకు ముందడుగు వేసారన్నారు. విద్యా సమాచారంతో పాటు పాఠ్యేతర అంశాలపై గోర్తి వివరించారు.

## 800 కుటుంబాలను దత్తత: భూ సమస్యలు పరిష్కరించండి!

### ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి

శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఆర్‌డిఓ డివిజన్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమాల్లో భాగంగా బంగారు కుటుం బాల ఎన్నికను చేపట్టనున్నట్లు ఆర్‌డిఓ భానుప్రకా ష్‌రెడ్డి సోమవారం మీడియాకు వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 11వేల మందిని గుర్తించామని ఆయన వివరించారు. పేదలను దత్తత తీసుకొవటానికి ఆర్థిక బలోపేతంగా ఉన్న కుటుంబాలు ముందుకు రావాలని ఆర్‌డిఓ పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకు 800 కుటుంబాలను దద్తత తీసుకొని ఆర్థిక స్వాంబన కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని అందుకు కొందరిని ఎంపిక చేసినట్లు ఆర్‌డిఓ వివరించారు. తమ పరిధిలో సహాయం చేయటానికి వ్యాపారస్తులు,ధనవంతులు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు,పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ఆర్‌డిఓ పిలుపు నిచ్చారు.

**భూ సమస్యలను పరిష్కరించండి:రైతులు**

సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా పలు గ్రామాల నుంచి జనం కదలి వచ్చారు. ముఖ్యంగా సోమవారం పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు భూ సమస్యలను పరిష్కరించాలని ఆర్‌డిఓకు వినతి పత్రాలు అందించారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూ వివాదాలను తొలగించి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. కోర్టులో వివాదాలను పరిష్కరించుటకు కోర్టుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారని వాటిని పరిష్కరించాలని కోరారు.

## పేదరికంపై యుద్ధం చంద్రబాబుకే సాధ్యం



పెళ్లకూరు జూలై 28 ప్రభాతవార్త: మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిఎన్ పేట చెంబెడు ఆర్లపాడు పునబాక పంచాయతీలలో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పర్యటించారు. ఇందులో భాగంగా ప్రతి పంచాయతీలో తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి అభిప్రాయాలు అడుగుతూ గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రాన్ని అప్పుల నుంచి అభివృద్ధి సంక్షేమం వైపు సీఎం చంద్రబాబు నాయుడు నడిపించుటకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, ఆరూరు సుబ్రహ్మణ్యం, పాలచూరు నరేంద్ర తాళ్లరెడ్డి శ్రీనివాస్ తాళ్ల యుగంధర్ పుట్టా భాను ప్రకాష్,చింతామణి రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు విజయకుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నాలి వాసు పొనబాక పోలయ్య హరినాయుడు, సుమన్‌రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## మారని అధికారుల తీరు... పలుశాఖ అధికారులు డుమ్మా



దొరవారిసత్రం,జులై 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డేకు ఖాళీ కుర్చీల నడుమున నడిచింది. ప్రజా సమస్యలు ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని శాఖ అధికారులతో ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించిన డివి సత్రంలో మాత్రం అన్ని శాఖ అధికారులు హాజరైన దాఖలు లేవని పలువురు అంటున్నారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు అన్ని శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో కాళీ కుర్చీలతో గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు తహాశీల్దార్ శైలుకుమారి ఎంపీడీవో గోవర్ధన్ పంచాయతీ ఏఈ హౌసింగ్ ఏఈ ఏపిఎం ఆర్డబ్ల్యూసీ ఒకరు ఇద్దరు తప్ప తప్ప మిగతా శాఖ అధికారులు ఎవరూ కూడా విధులకు హాజరుపాకపోవడం పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అన్ని శాఖ అధికారులు హాజరై విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఈనెల 30న నిసార్ ఉపగ్రహ ప్రయోగం




నాయుడుపేట, జూలై 28ప్రభాతవార్త: భాతర అంతరిక్ష పరిశోధన సంస్థ మరో భారీ రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేస్తుంది. సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈనెల 30న తేది సాయంత్రం 5గంటల 40నిమిషాలకు జిఎస్ఎల్‌వి-ఎఫ్16రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లును పూర్తి అయ్యాయి. 2392కిలోల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో-నాసా కలిసి సంయుక్తముగా రూపకల్పన చేశారు. ఇది పూర్తిగా వాతావరణ సమాచారం కోసం రూపొందించిన ఉపగ్రహం,అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ నిసార్ ఉపగ్రహం ద్వారా విలువైన వాతావరణ సమాచారం అందుతుంది. షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుండి జిఎస్ఎల్‌వి -ఎఫ్ 16రాకెట్ ద్వారా భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్ష కక్షలో నిసార్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. నిసార్ ఉపగ్రహం అందించే సమాచారాన్ని ప్రభుత్వంశాఖల ద్వార ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ అప్రమత్తం చేస్తుంటారు.

## రైతులకు డ్రోన్ స్ప్రే మిషన్లు పంపిణీ



చిల్లకూరు, జూలై 28 ప్రభాతవార్త: రైతులకు ఉపయోగపడే విధంగా కూటమి ప్రభుత్వం అదనాతమైన వ్యవసాయం యంత్రాలను సబ్సిడీ ద్వారా రైతులకు ఇవ్వడం జరుగుతుందని గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం 24 సొసైటీ కార్యాలయం వద్ద చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామానికి చెందిన దువ్వూరు వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరుకూరు పద్మజాకి 10 లక్షలు రూపాయిలు చేసే స్ప్రే యంత్రాన్ని సబ్సిడీ ఎనిమిది లక్షలు ఫోను, ఒక లక్ష 96 వేలకి అందించడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఆధునిక యంత్రాలు ద్వారా వ్యవసాయం చేసుకుని ఆదాయం పొందేందుకు కూటమి ప్రభుత్వం వీటిని అందిస్తుందని పొలంలో మందులను పిచికారి చేసుకునేందుకు డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు టార్పాలిన్ పట్టలు కూడా ఇవ్వలేదని రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి, చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, ఒబ్బాయి శివకుమార్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంను త్వరగా పూర్తి చేయాలి




గూడూరు, జూలై 28 ప్రభాతవార్త : పట్టణంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పంబలేరు బ్రిడ్జి పూర్తి చేసి గూడూరు ప్రజల కష్టాలు తీర్చాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతిపత్రంను భారతీయ జనతా యువ మోర్చా నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి కేంద్ర మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ గూడూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. గూడూరు ప్రజలు ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గూడూరు టూ టౌన్‌కు వెళ్లాలంటే ట్రాఫిక్‌లో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి అని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా నగర అధ్యక్షులు శివశంకర్, బిజేవైఎం నాయకులు కిరణ్, నవీణ్, మహేష్, ప్రసాద్, చైతన్య, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## సూళ్లూరుపేటలో 472వ నేత్రదానం

సూళ్లూరుపేట, జూలై 28 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు సోమవారం 472వ నేత్రదానం అందింది. నూకలపాలెం గ్రామ వాస్తవ్యులు గోచి మస్తానయ్య (71) మృతిచెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆయన నేత్రాల నుంచి కార్నియాలు సేకరించి చెన్నై శంకర నేత్రాలయకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విధుల నుంచి డిస్మిస్ చేయాలి : ఎంఎల్‌సి

కోట, జులై 28 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులను గుంజీలు తీయించి చితకబాదిన పిఇటి మాబాషాను అధికారులు సస్పెండ్ చేశారని, కానీ ఆయన్ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని ఎంఎల్‌సీ మేరిగ మురళీధర్ అన్నారు. సోమవారం ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం అక్కడి నుంచి ఎస్సీ వసతిగృహానికి వెళ్లి మేట్రిన్ ఉషారాణితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయులంటే తనకెంతో గౌరవమని, కానీ ఒకరిద్దరి వల్ల మొత్తం ఆ వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందన్నారు. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, షనీల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, తన్నమాల కోటారెడ్డి, మండల వైసీపీ జాయింట్ సెక్రటరీ పాముల సురేంద్ర, జిల్లా వైసీపీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి, తిన్నెలపూడి సర్పంచ్ పెంచలయ్య, మహిళా నాయకురాలు సుధారెడ్డి, నాగూర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## బయటపడిన బ్రిటీష్ కాలం నాటి నాణేలు



కోట, జులై 28 ప్రభాతవార్త: మండలంలోని గూడలి గ్రామంలోని కామాక్షి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కామాక్షిదేవి విగ్రహానికి జీర్ణోద్ధరణ పనుల కోసం తవ్వుతుండగా సాలమొత్త కింద 1880 నాటి బ్రిటీష్ కాలం నాణేలు బయటపడ్డాయి. వీటిని పురావస్తు శాఖ అధికారులకు అందజేస్తామని ఆలయ పూజారి కార్తీక్ స్వామి తెలియజేశారు.

## ఊరూరా బంగారు కుటుంబాలు

కోట, జులై 28 ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం పి-4 విధానం ప్రవేశపెట్టింది. సహాయం అవసరమైన పేద (బంగారు) కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు అర్హత కలిగిన మార్గదర్శకులు దత్తత తీసుకుంటారు. దీనికి సంబంధించి వచ్చే నెల 5వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ వేణు చెప్పారు. ఈ కార్యక్రమంతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే సభ్యులు స్వచ్ఛమైన నీటి సదుపాయం లేకపోవడం, బ్యాంకు ఖాతాలు, గ్యాస్, విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వంటివి అర్హతగా తీసుకుంటారు. ఇప్పటికే సచివాలయాల శాఖల ద్వారా అధికారులు సమాచారం సేకరించారు. కోట మండలంలో 2,551 కుటుంబాలను గుర్తించామని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ వేణు తెలిపారు.

## ఇన్‌ఛార్జి ఎంపిడిఓగా వేణు

కోట, జులై 28 ప్రభాతవార్త : ఎంపిడిఓ దిలీప్‌కుమార్ శిక్షణ నిమిత్తం బాపట్లకు వెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓగా వేణు బాధ్యతలు స్వీకరించారు. నెలరోజుల పాటు దిలీప్‌కుమార్ బాపట్లలో నూతన ఎంపిడిఓలకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు.

## జడ్పి హైస్కూల్‌కి స్పోర్ట్స్ కిట్ బహుకరణ



గూడూరు, జులై 28 ప్రభాతవార్త: అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు పాలిచెర్లవారిపాలెం స్కూల్‌కి స్పోర్ట్స్ కిట్‌ను వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మస్తాన్ చేతులు మీదుగా స్కూల్ ఉపాధ్యాయులు మాధవయ్యకి అందజేసారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పాలిచెర్లవారిపాల్యెం హైస్కూల్ నందు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మాధవయ్యవారి స్కూల్‌లోని విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ కావాలని ఎమ్మెల్యేని కోరారు. అడిగిన వెంటనే గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పోర్ట్స్ కిట్ మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే విద్యార్థిని విద్యార్థుల అవసరాల గుర్తించి వారికి ఆటలాడుకునేందుకు ఇప్పటి వరకు 15 ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ కిట్‌ను ఇచ్చారని తెలిపారు. పాలిచర్ల వారి పాలెం జడ్పి హైస్కూల్ కూడా స్పోర్ట్స్ కిట్ ఇచ్చినందుకు మాధవ్య, ఎమ్మెల్యేకి స్కూల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్, కానిస్టేబుల్ మస్తాన్, జి. మాధవయ్య, పి. రమేష్, పిడి దీవిపాలెం తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్‌గా బచ్చల ప్రమాణం



ఓజిలి, జులై 28 ప్రభాతవార్త : నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన 24వ పిఏసిఎస్ సొసైటీ వర్కింగ్ త్రీ మ్యాన్ కమిటీ ప్రమాణ స్వీకార వేడుకల్లో ఓజిలి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్రరెడ్డి డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బచ్చల రవీంద్రరెడ్డి సీనియర్ నాయకులు అని, కష్టపడి ఎన్నికల్లో నా గెలుపు కోసం ఎంతో శ్రమించారని ఆయన నీతి నిజాయితీ గల నాయకుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా బచ్చల రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ బాధ్యత కష్టపడి నిర్వహిస్తానని సభా సాక్షిగా ప్రమాణం చేసారు. ఈ వేడుకల్లో ఓజిలి మండలం సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి, ఈశ్వర్ రాజు, మల్లికార్జునరెడ్డి, ఫ్రాంక్లిన్, ఖలీల్, సుబ్బారెడ్డి, నారాయణ రెడ్డి, పురుషోత్తం రాజు, రఫీ, శ్రీనివాసులురెడ్డి, పరసా పరదేశి, మన్మథ రావు, వెంకట రమణ, ఏడుకొండలు, నాగయ్య, మండల అశేష జనవాహిని పాల్గొన్నారు.

## సమాజ సేవ కోసం కృషి చేయాలి : పిఎంజెఎఫ్




గూడూరు, జూలై 28 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజెపి, గూడూరు టౌన్ క్లబ్ గూడూరు వెస్ట్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు లయన్స్ క్లబ్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారి చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యవర్గ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు ద్వారా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ. గోపాలకృష్ణ, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫాస్ట్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బి. శ్రీనివాస్, పిడిజిఎం గౌతమ్, డాక్టర్ ఎం. విరూపాక్ష రెడ్డి, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ ఆర్‌వి రావు, పిడిజివై అమృతవల్లి, ఫాస్ట్ జోన్ చైర్మన్ గురునాధం, రూపేష్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, మురళి నాయుడు, మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆండాల్ అమ్మవారి నీరాట్టు ఉత్సవాలు



నారాయణవనం, జూలై 28 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం కల్యాణవేంకన్న ఆలయంలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారి నీరాట్టు ఉత్సవ వేడుకలు సోమవారంతో ఘనంగా ముగిసింది. టిటిడి అధికారులు ఈ ఉత్సవాలను 10రోజుల పాటు నిర్వహించారు. చివరిరోజు సోమవారం ఆలయంలో శుద్ది చేసిన తర్వాత అభిషేకం చేసిన తర్వాత అమ్మవారిని పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం పురవీధుల్లో ఆండాల్ అమ్మవారు సమేత కల్యాణవేంకటేశ్వరున్ని తిరుచ్చి వాహనంపై అదిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. భక్తులు అడుగడుగునా టెంకాయహారుతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. స్వామి,అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, అర్చకులు, సిబ్బ ంది పాల్గొన్నారు.

## టిటిడి విద్యార్థులకు "సద్గమయ"శిక్షణ



తిరుమల, జూలై 28ప్రభాతవార్తప్రతినిధి: సనాతన హిందూ ధర్మం గురించి విద్యార్థులకు తెలియ జెప్పేందుకు టిటిడి,హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "సద్గమయ"శిక్షణ కార్యక్రమం సోమవారం మొదలైంది. తిరుపతి, తిరుమలలోని టిటిడికి చెందిన ఏడు పాఠశాల్లో నాలుగురోజులపాటు అంశాలపై శిక్షణ నిస్తారు.

## మామిడి రైతుల జాబితాపై పారదర్శకంగా సర్వే

- మామిడి రైతులకు రూ.150 కోట్ల సబ్సిడీ
- కలెక్టర్ సుమిత్‌కుమార్




చిత్తూరు, జులై 28 ప్రభాతవార్త: మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకు తరలించిన రైతుల జాబితా సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సుమిత్ కుమార్ కలెక్టరేట్ నుండి సోమవారం జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిలు కలిసి ఉద్యాన శాఖ డిడి మధుసూధన్‌రెడ్డి, వ్యవసాయ, సెరికల్చర్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4 సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. తోతాపురి రైతులకు ఇబ్బంది కలుగకుండా వుండటానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై వుందన్నారు. జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి జులై నెలలో, జులై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగు తుందన్నారు. ఆగస్టు 1వ తేదీలోపు అన్ని రికార్డుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే రైతుల బ్యాంకు ఖాతాలకు సంబంధించి బ్యాంకు వివరాలు, ఐఎఫ్ఎస్‌సి కోడ్, ఈ-క్రాప్ పంటలను పరిశీలించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందన్నారు. అలాంటి నివేదికలు, జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2.25 లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 28,370 రైతుల డేటా మండల స్థాయి బృందాలకు పంపిణీ చేయడం జరిగిందని, ఆర్ఎస్‌కె స్థాయిలో రైతుల వివరాలను ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జీలు విఆర్‌ఓలు కలిసి పరిశీలించాలన్నారు. అనంతరం మండలాల వారీగా రైతుల జాబితాను తయారు చేసి ఎంఇఓ, హెచ్ఓ, తహసిల్దారు సంతకాలతో ధృవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి మురళీకృష్ణ, మార్కెటింగ్ ఎడి పరమేశ్వరన్, అధికారులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

### ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం- జెఈవో వీరబ్రహ్మం



తిరుచానూరు, జూలై 28 ప్రభాతవార్త: ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహిం చనున్నట్లు తిరుపతి జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి అస్థాన మండపంలో సోమవారం జేఈవో వరలక్ష్మి వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా జేఈవో మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం సందర్భంగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 8వ తేది శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. వరలక్ష్మి వ్రతంలో భక్తులు ఇద్దరు 1000 రూపాయిలు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. ఈ సందర్భంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మి పూజ, కల్యాణోత్సవం బ్రేక్ దర్శనం, ఊంజల్ సేవలను టిటిడి రద్దు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగమ సలహాదారులు శ్రీనివాసచార్యులు, సీనియర్ అర్చకులు బాబు స్వామి, మణికంఠ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, విజివో సురేంద్ర, సూపరింటెండెంట్ రమేష్ ప్రసాద్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాణిపాకం హుండీల ద్వారా రూ.1.82 కోట్లు ఆదాయం



కాణిపాకం, జులై 28 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంకు హుండీల లెక్కింపు ద్వారా 1.82 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. సోమవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఇఓ పెంచాల కిషోర్ ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈ సందర్భంగా 24 రోజులకు గాను హుండీల ద్వారా 1,81,84,138 రూపాయలు ఆదాయంగా వచ్చింది. అలాగే 40 గ్రాముల బంగారు, 790 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు గోసంరక్షణ హుండీ ద్వారా 21,032 రూపాయలు ఆదాయం వచ్చింది. అలాగే నిత్యఅన్నదానం హుండీ ద్వారా 51,031 రూపాయలు ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 2,488 అమెరికా డాలర్లు, 5 ఇంగ్లాండ్ ఫౌండ్లు, 230 యుఎఇ దినార్స్, 85 కెనడా డాలర్లు, 20 యూరో కరెన్సీ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ సాగర్‌బాబు, ఎఇఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రతాప్, ధనంజయ, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరిటెండెంట్లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, కాణిపాకం యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్ఐ కుటుంబానికి కోటి రూపాయల చెక్కు అందజేత



తిరుపతి విద్య, జులై 28 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వడమాలపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ వై.గురు స్వామి (467) 12032025న విధి నిర్వహణలో భాగంగా అప్పలాయగుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయం కావడంతో దుర్మరణం పాలయ్యారు.ఏఎస్ఐ గురు స్వామికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పోలీస్ శాలరీ ప్యాకేజీ (పీఎస్‌పీ) స్కీం కింద జీతం ఖాతా ఉండటంతో,ఆయన భార్య వై.చిట్టెమ్మకు ప్రమాదవశాత్తు మరణ బీమా కింద కోటి రూపాయలు అందజేసారు.ఎస్‌బీఐ ఏర్పేడు బ్రాంచ్ మేనేజర్ గిరిజ,పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్ రెడ్డి సహకారంతో ఎస్‌బీఐతో టై అప్ అయిన ఓరియంటల్ ఇన్సూరెన్స్ వారు ఈ క్లెయిమ్‌ను ప్రాసెస్ చేశారు. సోమవారం ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజు ఐపీఎస్ తన కార్యాలయం వద్ద వై. చిట్టెమ్మకు కోటి రూపాయల చెక్కును అందజేశారు.

## శివయ్య సేవలో కేదార్‌నాధ్ మఠాధిపతి



శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాల యంలో సోమవారం ఉదయం ఆలయానికి తండోప తండాలుగా భక్తులు హాజరై స్వామి వారి అభిషేక సేవల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కేదార్‌నాథ్‌లోని మఠాధిపతి సదానందగిరి స్వామి(109) శివయ్య దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పిఆర్ఓ రవిలు వేద పండితులతో, మేళతాళాలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయ స్వామి ఆలయం ఎదురుగా వేదపండితులచే ప్రత్యేకా శీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## గాజుల అలంకరణలో శ్రీ కామాక్షిదేవి



పుత్తూరు రూరల్, జూలై 28 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆడి పుబ్బ సందర్భంగా శ్రీకామాక్షిదేవిని గాజుల అలంకరణతో సుందరంగా అలంకరించారు. ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం వివిధ రకాల రంగులతో గాజులతో అమ్మవారిని అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు చేశారు.

## ఆగష్టు 15 నుంచి స్వచ్ఛరథాలు




తిరుపతిరూరల్, జూలై 28 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం వినూత్నంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛరథం పథకాన్ని ఆగష్టు 15 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్ తెలిపారు. ఇప్పటికే ఈ పథకాన్ని గుంటూరు రూరల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద మూడు గ్రామాలలో అమలు చేసి, మంచి ఫలితాలు సాధించిందని, రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛరథం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇంట్లో నిరుపయోగకరంగా ఉన్న రీ సైక్లింగ్‌కు ఉపయోగపడే ప్లాస్టిక్ వస్తువులు, అట్టముక్కలు, పేపర్లు, ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ సంచులు తదితర వస్తువులనే తీసుకుని, నిత్యవసర వస్తువులైన కందిపప్పు, పేస్టులు, తలనూనెలు,వేరుశనగ పప్పు, కాఫీ పొడి, ఎర్ర గడ్డలు, శాంపులు, అల్లం, తెల్లగడ్డలు, డిటర్జంట్ షోపులు, డిటర్జంట్ పొడర్లు తదితర వస్తువులను వస్తు మార్పిడి కింద అందజేస్తారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ డిలవరీకి చేసే వాహనాలను స్వచ్ఛరథములు వాడుకలోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎండియు వ్యవస్థను రద్దు చేసిన విషయం తెల్సిందే. ఎండియు వాహనాలనే స్వచ్ఛ రథాలుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

## ప్రతి గ్రామానికి సాగునీరు అందించటమే లక్ష్యం : బృందమ్మ

తొట్టంబేడు,జూలై 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ప్రజల దాహార్తిని తీర్చటానికి మంచినీరు,రైతులకు సాగు నీరందించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారని బొజ్జల బృందమ్మ అన్నారు. గోపాలన్న రాజ్యం, ఆయన పరిపాలను తీసుకు రావాలన్నది సుధీర్‌రెడ్డి లక్ష్యం అని వివరించారు. సోమవారం చియ్యవరంలో ప్రభుత్వం రూ.4.5లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు ఏర్పాటు చేసారు. ప్రతి రోజూ ప్రభుత్వం రూపొందించిన తొలి అడుగు కార్యక్రమాలను మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసారు.ఈ నేపథ్యంలో సోమవారం చియ్యవరంలో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభం ఏర్పాటు చేసారు. ప్రారంభం తరువాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బృందమ్మ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు మునిరాజానాయుడుతో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, మాజీ జడ్‌పిటిసి వెంకటాచలం, రామానాయుడు, రామయ్య, కృష్ణయ్య, వెంకటేష్ వేమాలయ్య, శంకరయ్య, సుమతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **RANGINENI VENKAMA NAIDU CHENCHAIAH** S/o R.Venkama Naidu (Old Name) R/o. D.No.1-47 Mannavaram (V), Srikala hasti (M), Tirupati Dist.A.P-517 620. I have changed my name to **CHENCHAIAH RANGINENI** S/o R.Venkama Naidu (New Name). Henceforth I will be known as **CHENCHAIAH RANGINENI.**

I, **RANGINENI VARSHINI** W/o Rangineni Chanchaiah (Old Name) R/o. D.No: 1-47 Mannavaram (V), Srikalahasti (M), Tirupati Dist. A.P-517 620. I have changed my name to **KALUVAKOLLU VARSHINI** W/o Rangineni Chenchaiah (New Name). Henceforth I will be known as **KALUVAKOLLU VARSHINI.**